VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సంపుటి 24 సంచిక 215 | విజయవాడ 12—11—74 మంగళవారం | 4 పేజీలు 25 పైసలు

మహతలాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్ అధ్వర్యాన పోరామ్

రవికళ (A. C.)

ప్రారంభోత్సవ సందర్భంగా

స్వయంగా విచ్చేసిన, శుభాకాంక్షలు పంపిన ఖాతాదారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు మా హృదయ పూర్వక శుభాకాంక్షల నందజేస్తున్నాం.

గొల్లు వెంకన్న & కో; భీమవరం.

పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ జైత్రయాత్ర

5 లక్షలమందితో బ్రహ్మాండమైన ప్రదర్శన

బీహారు ప్రజానీకమంతా జె. పి. వెనుకనే ఉన్నదనే బూటక ప్రచారానికి చావుదెబ్బ

పాట్నా, నవంబరు 11

బీహారు రాజధాని పాట్నాలో నేడు అరుణపతాక జైత్రయాత్ర అప్రతిహతంగా సాగింది. కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలో 5 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. శాసనసభను రద్దుచేయాలనే తన ఉద్యమం వెనుక యావత్తు బీహారు ప్రజలు ఉన్నారనే జయప్రకాశ్ నారాయణ బూటక ప్రచారానికి యీ మహా ప్రజాప్రదర్శన చావుదెబ్బ కొట్టింది.

పారిశ్రామిక కార్మికులు, వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, గిరిజనులు హరిజనులు తదితర అశేష శ్రామిక జనసందోహం యీ చారిత్రాత్మక ప్రదర్శనలో పాల్గొని జయప్రకాశ్ నారాయణ ప్రజాతంత్ర వ్యతిరేక ఉద్యమాన్ని, ప్రతీఘాత-విప్లవాన్ని తిప్పికొట్టారు. పాట్నా నగర ప్రజలందరూ తండోపతండాలుగా వీధులలో కిక్కిరిసిపోయి ఈ ప్రదర్శనను సంభ్రమాశ్చర్యాలతో తిలకించారు.



అయిదు లక్షలమంది ప్రదర్శకులతో పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ జైత్రయాత్ర జరిగింది.

బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ సర్కార్, భారత, కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఇంద్రదీప్‌సిన్హా, శ్రీ యోగేంద్ర శర్మ నాయకత్వం వహించారు. స్వల్ప అస్వస్థతకు గురైన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర రాజేశ్వరరావు ప్రదర్శన మధ్యలో ఒక కారులో కూర్చొని వున్నారు.

ప్రదర్శన అగ్రభాగాన ఎర్రటి దొక్కాలు, కాకి ప్యాంట్లు, మెడలో ఎరుపు రుమాళ్ళు ధరించిన ముగ్గురు వాలంటీర్లు మోటార్ సైకిళ్ళపై పై బెట్లుగాపోతున్నారు వారివెనుక పెద్ద అరుణ పతాకాలు ధరించిన ముగ్గురు వాలంటీర్లు నడిచారు. లాఠీలు ధరించిన రెడ్‌షర్ట్ వాలంటీర్లు వీరిని మూడు వరుసలలో అనుసరించారు.

వారి వెనుక రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సభ్యులు, పార్టీ శాసనసభ్యులు యం ఎల్ ఎలు తదుపరి వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థి, యువజన, కిసాన్, మహిళా సంఘ కార్యకర్తలు నడిచారు. వివిధ జిల్లాలనుండి అసంఖ్యాకంగా వచ్చిన ప్రజా నదీప్రవాహం వారిని అనుసరించింది.

పారిశ్రామిక గాంధీ మైదానం నుండి సరిగ్గా ఉదయం 10 గంటలకు ప్రదర్శన బయలుదేరింది.

ప్రదర్శనలలో వ్యవసాయ కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు భూమిలేని పేదలు, కౌలుదారులు, గిరిజనులు, హరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలలనుండి వచ్చిన గ్రామీణ పేదలుఅధిక సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొనటం విశేషం అదివాసి ప్రజలందరూ తమ సంప్రదాయక దుస్తులతోనూ విల్లంబులు ధరించి నడిచారు. గ్రామీణ ప్రజల చేతిధ్వజాలు, బల్లేలు తదితర ఆత్మరక్షణ సాధనాలు పట్టుకొని నడిచారు

5 లక్షల మందికి పైగా ప్రదర్శనలో పాల్గొన్నారని శ్రీ జగన్నాథ సర్కార్ పత్రికలవారికి చెప్పారు

జూన్ 8 న కమ్యూనిస్టుపార్టీ జరిపిన ప్రదర్శనకంటే నేటి ప్రదర్శన మూడు రెట్లుంది జూన్ 5 న జయప్రకాశ్ నారాయణ్ ప్రదర్శన కంటే నేటి ప్రదర్శన 10 రెట్లుంది అని శ్రీ సర్కార్ తెలిపారు

"జయప్రకాశ్ నాయకత్వాన అభివృద్ధి విరోధక శక్తులు జరుపుతున్న కుట్రలను మేము ఓడించగలం అని ఈ మహా ప్రదర్శన రుజువుచేసింది శ్రీసర్కార్ అన్నారు.

ప్రదర్శన అగ్రభాగం గాంధీ మైదానం నుండి 6కిలోమీటర్ల దూరానవున్నరాజ్‌భవన్‌కు చేరుకునే సమయానికి మైదానంలో యింకా ఊరేగింపులో పాల్గొనడానికివచ్చిన వేల సంఖ్యలో వున్న ప్రదర్శకులు వరుసలలో నిలబడుతూనే వున్నారు.

దెగుసరాయ్ జిల్లా నుండి వచ్చినవారు ప్రదర్శన మొదటిలోనూ, పాట్నా జిల్లాకు చెందిన ప్రదర్శకులు ప్రదర్శన చివర నడిచారు

"శాసనసభను రద్దు చేయవద్దు", "ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయవద్దు" రాష్ట్ర శాసనసభను తక్షణమే సమావేశపరచాలి, ఆర్డినెన్సుల పాలనకు స్వస్తి చెప్పాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. దానిని మేము రక్షిస్తాము ప్రజా ప్రభుత్వాన్ని గౌరవిస్తాం, నియంతృత్వాన్ని అనుమతిందం అని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ప్రదర్శకులు యింకా ఈ క్రింది నినాదాలిచ్చారని పి. టి. ఐ తెలుపుతున్నది.

ఢాన్ సబా భంగ్ హువాతో
జూన్ బోంగ్ పడకోమ్ నహీ
(శాసనసభ రద్దయితే, రోడ్లపైనే తేల్తుంది)

అమెరికా కో దేదో జార్
జయప్రకాశ్ కి హోగయాహార్
(జయప్రకాశ్ చిత్తయ్యాడని అమెరికాకు తంతి పంపండి)

అమెరికా కో దోదలార్
అతల్ బిహారీ-జయప్రకాశ్
(అతల్ బిహారీ - జయప్రకాశ్‌లు అమెరికా దలారీలు)

ప్రదర్శన ఒక పాయింట్‌ను దాటేందుకు 3 గంటలు పట్టింది. ప్రదర్శన ప్రశాంతంగా జరిగింది

ప్రదర్శన రాజభవన్‌కు చేరిన తరువాత 10 మంది సభ్యులుగల కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొని 14 అంశాలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించింది

శ్రీ జగన్నాథ సర్కార్ నాయకత్వం వహించిన ఈ ప్రతినిధివర్గంలో శ్రీ భోలా ప్రసాద్ (యం ఏ), శ్రీ చంద్రశేఖర్ సింగ్ (యం యల్ ఏ) శేఖ్ బారాయణ్‌భూ (యం యల్ ఏ.) ప్రభృతులు వున్నారు

జె. పి. అనుయాయుల హింసాకాండ

రాజధానికి తరలివస్తున్న ప్రజా ప్రవాహాన్ని అడ్డుకొనేందుకు జయప్రకాశ్ అనుచరులు అనేకచోట్ల పెద్ద ఎత్తున హింసాకాండకు పాల్పడ్డారు. రైళ్ళ పట్టాలు పీకివేయడం, బోగీలలో దూరి పేద ప్రయాణీకులను దోచుకోవడం, కత్తులు, కర్రలతో దాడులు, మహిళలు పిల్లలపైగూడా అత్యాచారాలు సాగించారు. ఎఱలను భయభ్రాంతులు చేయడానికి పుకార్లు పుట్టిస్తున్నారు అయినాసరే అర్థం కుదరనివన్నీ అధిగమించి ప్రదర్శకులు మహా ప్రవాహంలా నగరంలోకి వచ్చివరుసగానే ఉన్నారు అనేకచోట్ల గూండాలను వీరోచితంగా ప్రతిఘటించి వారికి బుద్ధి చెప్పి విజయోత్సాహంతో గాంధీ మైదానానికి చేరుకుంటున్నారు.

ప్రతిప్రదర్శకుడివద్దా ఒక లాఠీ దానికి ఎర్రజెండా ఉన్నాయి. అత్యధికులకు తుంకన

(మిగతా 2 వ పేజీలో)

ఇదీలోకం

"ఆ రౌడీలకు వ్యతిరేకంగా తీర్పు చెబితే యేం కొంప మునుగుతుందో నని భేసు అంటూనే వున్నా"

తిమ్మారెడ్డి బెదిరింపులు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 11

ధాన్యసేకరణ పేరుతో లెవీ వసూలు కార్యక్రమం జరిపితే ప్రజలు ప్రశాంతంగా కూర్చోలేరని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పిడ్డిరెడ్డి, తిమ్మారెడ్డి వేడి కక్కుడ ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు

ఎరువులధర, వరవరావద్దతిని, విమర్శిస్తూ దీనికంతటికీ కారణం ప్రభుత్వ అసమర్థత ఉద్దేశపూర్వకమైన అలస్యం లేదా మరేమైనా అనండి అని ఆయన అన్నారు. ప్రైవేటువారి చేతుల్లోకూడా వుందనుకోండి అని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

భారత రక్షణ నిబంధనలను ప్రభుత్వ అధికారులకుకూడా వర్తింపజేయాలనిఆయన కోరారు ఇతర రాష్ట్రాలనుండి ఎరువుల రవాణా కొనసాగుతున్నందువ్యాపారులపై ప్రభుత్వ అంక్ష, శిక్ష విధించరాదని ఆయన సూచించారు దొంగరవాణాలు కొనసాగిందా అంటారా ? అని ప్రశ్నించగా నేను దానిని దొంగరవాణా అనను, ఎరువుల ప్రవాహం అంటాను అని జవాబు చెప్పాడు

జయప్రకాశ్ ఉద్యమం

జయప్రకాశ్ ఉద్యమంపై ఆంధ్ర ప్రదేశ్‌లో ఆయన కార్యక్రమంపై విలేకరులు అడిగిన అనేక ప్రశ్నలకు జవాబుగా జె. పి. పర్యటన తేదీలు ఇంకా నిర్ణయించబడి లేదని చెప్పారు అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో అశాంతితో వున్నారు. వరి పాలన ఎంతమాత్రం ప్రజాభక్తి పక్రమంగా సహాయ పడటంలేదు ప్రజల సమస్యలకు జె. పి ప్రతీక అని ఆయన వర్ణించారు.

బీహార్ లాంటి పరిస్థితిని మీరు ప్రారంభిస్తారా ? అని అడగ్గా బీహార్‌లో ఏమి జరుగుతున్నదో ఈ నాటివరకూ తెలియనన్నారు

ప్రస్తుత ప్రజాతంత్ర వ్యవస్థను మార్చాలి ఈ నాటి ఎన్నికలు, ఎలక్షన్స్ కన్నా కలెక్షన్స్‌కు ప్రాధాన్యతయిస్తున్నాయి ఎన్నికల అనంతరం ఎన్నికల కమిషన్‌కు అప్పగించేలేక్కలుఆత్మవంచనకోహడినని. అందువల్ల ఎన్నికల చట్టం నుండి అధ్యాం

(మిగతా 3 వ పేజీలో)

పార్లమెంటు ఉభయ సభల్లో గందరగోళం

ప్రశ్నోత్తరాల సమయం రద్దుకై ప్రతిపక్షాల విఫలయత్నం

న్యూఢిల్లీ, నవంబరు 11

శీతాకాల పార్లమెంటు సమావేశం తీవ్ర గందరగోళం మధ్య నేడు ప్రారంభమయింది.

బీహార్ పరిస్థితి, జయప్రకాశ్‌పై దాడి, భారత - అమెరికా కమిషన్, ఎన్నికల వ్యయం అర్డినెన్సులపై చర్చించేందుకు ప్రశ్నోత్తరాల సమయాన్ని వస్పెండ్ చేయాలని లోక్‌సభలో కొన్ని పక్షాల సభ్యులు కోరారు

ఈ సమస్యలపై చర్చకు ఇతర అవకాశాలను కల్పిస్తామని స్పీకర్ శ్రీ బిజ్లాన్ హామీ ఇవ్వటంతో గందరగోళం ముగిసింది

బీహార్ సమస్యను పోలిటిక్సుపార్టీ సభ్యులు శ్రీ మధుదండవతే సభలో ప్రస్తావిస్తూ జయప్రకాశ్ నారాయణ్‌పై దాడి చేయటం జరిగిందని తెలియచేసి పార్లమెంటరీ పద్ధతులు తప్పవద్దమన్నారన్నారు

బీహార్ పరిస్థితి మినహా మరో దానిపై చర్చించే దారులేదో తాము లేమని అయన అన్నారు

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్‌తో ఒప్పందంపై సంతకాలుచేయటం ద్వారా అమెరికా పెట్టుబడుదారులకు ప్రధానమంత్రి దేశాన్ని అమ్మివేశారని అన్నారు ఈ సమస్యపై పార్లమెంటు తీర్మానం క్రింద చర్చించాలని అయనన్నారు

ఎన్నికల వ్యయానికి సంబంధించిన అర్డినెన్సుపై మొదట చర్చించాలని మరో సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ మధులిమాయే కోరారు ప్రధానమంత్రి ఎన్నికకు సంబంధించి రిట్ పిటిషన్ విచారణలో వున్నందున యీ అర్డినెన్సు జారీ చేయటం జరిగిందని అయనన్నారు

బీహార్ పరిస్థితిపై చర్చకు కూడా నోటీసును యిచ్చానని జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ అన్నారు.

అయితే స్పీకర్ వారి వాదనలను తిరస్కరిస్తూ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఎక్కువ ప్రశ్నలను చేపట్టి, సమాధానాలను రాబట్టాలని షిల్లాంగ్‌లో జరిగిన స్పీకర్ల సమావేశం సిఫార్సు చేసిందని శ్రీ బిజ్లాన్ అన్నారు.

రాజ్యసభలో గొడవ

సభ కార్యక్రమాలు నిలిచిపోవటాన్ని రద్దు చేసి బీహార్‌లోని అసాధారణ పరిస్థితిపై యీరోజంతా రాజ్యసభలో చర్చించాలంటూ కొన్ని ప్రతిపక్షాల సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో అంతరాయం కల్పించేందుకు ప్రయత్నించారు.

సమావేశం ప్రారంభమయిన వెంటనే శ్రీ రాజ్‌నారాయణ్ రాబి రాయ్‌లు లేచి బీహార్‌లో మొత్తం పరిపాలన, రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా స్థంభించిపోయాయని అందువల్ల సభలో మొదట అక్కడ పరిస్థితిపై చర్చించాలని కోరారు

బీహార్ పరిస్థితిపై చర్చకు తను నోటీసు యిచ్చానని, దేశంలో 1919 తర్వాత ఏర్పడిన అసాధారణ పరిస్థితిపై సభ చర్చించాలని జనసంఘ్ నాయకుడు శ్రీ యల్ కె అద్వానీకోరారు.

అయితే కాంగ్రెసు సభ్యులు శ్రీ వి వి రాజా, శ్రీమతి పూరవి ముఖర్జీలు వెంటనే లేచి అద్వానీ డిమాండ్‌ను వ్యతిరేకించారు నిబంధనల ప్రకారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలను మినహా మరో దానిని చేపట్టరాదని వారు అన్నారు

దీనితో కాంగ్రెసు, జనసంఘ్, మార్క్సిస్టుపార్టీ సభ్యులమధ్య వాద ప్రతివాదాలు రేగటంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది

ఈ దశలో సభాధ్యక్షులు శ్రీ బి డి జట్టి జోక్యం చేసుకుని అభ్యర్థన చేసేందుకు అద్వానీకి అనుమతి యిచ్చానని విజ్ఞప్తి చిన్న తర్వాతనే దానిపై నిర్ణయం చేస్తానని అన్నారు.

శ్రీ అద్వానీ యీ ప్రకటన చేస్తుండగా కాంగ్రెసు సభ్యులు అభ్యంతరాలు చెపుతూనే వున్నారు.

మహిళను వివస్త్రచేసి చంటి బిడను ఎత్తుకు పోయిన కిరాతకం

పాట్నా, నవంబరు 10

పాట్నా ప్రదర్శనకు వస్తున్న మహిళను జయప్రకాశ్ అనుయాయులు వివస్త్రనుచేసి తంతనున్న తుంటి బిడ్డను ఎత్తుకుపోయిన పైశాచిక ఘటనను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథసర్కార్ నేడిక్కడ చెప్పారు

కరౌకా బ్లాక్‌పూర్‌లో రైళ్ళను దుండగులు అడ్డుకొన్నారు. ఎర్రజెండాలు పట్టుకున్న కమ్యూనిస్టు ప్రదర్శకులపైనా సాధారణ ప్రయాణీకులపైనా నిర్విచక్షణారహితంగా దాడిచేసి, దారుణహింసాకాండ జరిపారు. రైళ్ళపైనున్న వీరత్వంగా తయారయ్యాయి

మధుబని జిల్లాలోని మారుమూల గ్రామం నుండి కిసాన్ పాంజియార్ అనే మహిళ ప్రదర్శనలో పాల్గొనేందుకు వస్తున్నది.

జయప్రకాశ్ ముఠావాడు ఆమెపై దాడిచేసి నిర్దయగంగా బట్టలు ఒలిచి వివస్త్రను చేశారు ఆమె తంతనున్న పాలుకారే రెండేళ్ళ పసికందును లాక్కున్నారు. ఇంతలో ప్రదర్శకులు అక్కడికి రాగా దుండగులు తుంటి బిడ్డతో ఎక్కడికో పరారయ్యారు ఆమె తన బిడ్డకోసం ఎంత వెతికినా ప్రయోజనం లేకపోయింది.

తుంటిబిడ్డ లేకపోయినా సరే ప్రదర్శనలో పాలొని తీరాలనే దీక్షతో ఆమె అందరికీ కలిసి నేరుగా పాట్నా వచ్చేసింది.

పార్లమెంటుకు దీపావళి సెలవులు

న్యూఢిల్లీ, నవంబరు 11

దీపావళి సందర్భంగా పార్లమెంటుకు 13, 14 తేదీలలో సెలవు వుంటుంది

ప్రతిపక్ష సభ్యుల మాతన మేరకు ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

బ్రహ్మాండమైన ప్రదర్శన

— శ్రీ బారువా

పాట్నా, నవంబరు 11

బీహార్‌లో నేడు కమ్యూనిస్టు పార్టీ జరిపిన ప్రదర్శన బ్రహ్మాండమైనదనీ, ఒక పాయింట్ నుండి వెళ్ళటానికి రెండు గంటలకు పైగా పట్టినప్పటికీ యింకా అనంతంగా సాగటాన్ని చూడాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవకాంత బారువా నేడు యిక్కడ అన్నారు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఆందోళనను సామాన్యప్రజలు ప్రత్యేకంగా రోటా నాగపూర్‌లో ఎవరు బలపరచటంలేదని ఆయన అన్నారు

ఇపుడు బీహారు మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించేది లేదని ఢిల్లీ బయలుదేరే ముందు పత్రికల వారితో ఆయన అన్నారు

ఆకాశవాణి అపభ్రంశ వార్తా ప్రసారం

విజయవాడ, నవంబరు 11

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నేటి ఉదయం 7 గంటలకు ప్రసారంచేసిన తెలుగు వార్తలలో పాట్నాలో నేడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన 'బీహారు ప్రభుత్వాన్ని బలపరుస్తూ' పెద్ద ప్రదర్శన జరుపుతూందని తప్పులు తడక వార్తా ప్రసారం చేసింది బీహారు శాసనసభ రద్దుకై జరుగుతున్న జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని వ్యతిరేకించుతూ, శాసనసభను వెంటనే సమావేశ పరచాలని డిమాండు చేస్తూ ఈ ప్రదర్శన జరిపింది అంటేకాని రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా కాదు లోధ జూన్ 8వ తేదీన జరిపిన ప్రదర్శననుకూడా ఆకాశవాణి యిదే విధంగా వక్రభాష్యంచేస్తూ అపభ్రంశ వార్తా ప్రసారం చేసింది.

సంపాదకీయం

బీహారులో అరుణపతాక జైత్రయాత్రకు జేజేలు !

బీహారు రాజధాని పాట్నాలో 5 లక్షల మందికిపైగా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపి బీహారు ప్రజాభిప్రాయమంతా జె. పి వెనుకనే ఉన్నదన్న బూటక ప్రచారానికి చావుదెబ్బకొట్టారు. జె పి. విప్లవ ప్రతీఘాత ఉద్యమాన్ని చిత్తుచేసే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల బలాన్ని ఈ ప్రదర్శన చాటిచెప్పింది. ఇంత మహా త్తర ప్రదర్శన జరిపిన బీహార్ కమ్యూనిస్టుసమితికి మావిప్లవాభి వందనలు తెలియ జేస్తూన్నాం.

ప్రజ లెన్నుకొన్న శాసనసభను రద్దు చేయించి, ప్రజల కనీస ప్రజాతంత్ర హక్కులను, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, మితవాద నియంతృత్వాన్ని ప్రతిష్టించడానికి జయప్రకాశ్ నారాయణను ఉత్సవ విగ్రహంగా ముందు పెట్టుకొని, బీహారులోని, దేశంలోని మితవాద, మతవాద, అభివృద్ధి విరోధక శక్తులన్నీ కుట్ర జరిపాయి. బీహారులోని భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలు, దొంగ మార్కెటీదారులు, దొంగ రవాణాదార్లు మొదలైన స్వార్థపర వర్గాలన్నీ యీ ఉద్యమం వెనుక ఉన్నాయి. ఈ ఉద్యమాన్ని పోషించాయి

జె పి. ఉద్యమం ప్రజల ఉద్యమం కాదనీ, ఇది ప్రజల ప్రయోజనాల కోసం కాదనీ, ఇది భూ సంస్కరణలు అమలు జరపించి, పేదలకు భూమి ఇచ్చే ఉద్యమం కాదనీ, కౌలుదార్ల హక్కులు రక్షించే ఉద్యమంకాదనీ, దొంగ నిల్వలు బైటికి లాగి ప్రజలకు ఆహారాన్ని అందించే ఉద్యమం కాదనీ జయప్రకాశ్ "సంపూర్ణ విప్లవం" స్వార్థపరవర్గాల విప్లవ ప్రతీఘాత ఉద్యమమనీ, నేడు పాట్నా నగర వీధులలో ఈ బ్రహ్మాండమైన ప్రదర్శనలో అశేష కార్మిక, కర్షక, హరిజన, గిరిజన తదితర శ్రామిక ప్రజానీకం పాల్గొనడం ద్వారా ప్రత్యక్షంగా నిరూపించారు

జె పి ఉద్యమకారులు ఆర్ ఎస్ ఎస్ ఆనందమార్గ్ తదితర సంస్థల గూండాలు జరిపిన అనేక అఘాయిత్యాలను తిప్పికొట్టి రాష్ట్రం నలుమూలలనుండీ వచ్చి ఈ ప్రదర్శనను జయప్రదం చేసిన బీహారు శ్రామిక ప్రజానీకానికి మా అభివందనలు తెలియజేస్తున్నాం. కాంగ్రెస్‌తో సహా బీహారులోని ప్రజాతంత్ర శక్తులన్నీ సమైక్యమై జయప్రకాశ్ నారాయణ్ విప్లవ ప్రతీఘాత, ఫాసిస్టు ఉద్యమాన్ని పూర్తిగా ఓడించుతారని ఆశిస్తున్నాం.

లైసెన్సుల కుంభకోణంలో పార్లమెంటు సభ్యుని అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 11

లైసెన్సుల కుంభకోణానికి సంబంధించి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ తుర్ మోహన్ రామ్‌ను అరెస్టు చేసినట్లు కేంద్ర గూఢచారి శాఖ లోక్‌సభ స్పీకర్‌కు తెలియ చేసింది

డు 10 వేల విలువగల బాండ్లు తీసుకొని అయనను విడుదల చేసినట్లు కూడా స్పీకర్‌కు తెలియచేయబడింది

నవంబరు 8 న స్పీకర్‌కు అందజేయబడిన ఈ సమాచారం నేడు లోక్‌సభ బులెటిన్‌లో ప్రకటింపబడింది శ్రీ తుర్ మోహన్‌రామ్‌ను 7 వ తేదీ న్యూఢిల్లీలో అరెస్టు చేశారు

ఈయనతోపాటు మాజీ యం ఏ శ్రీ మోగేంద్ర ఝా (కాం)ను కూడా అరెస్టు చేసి విడుదల చేశారు.

విశాలాంధ్ర

దీపావళి ప్రత్యేక సంచిక

13-11-74 బుధవారం దీపావళి పండుగ సందర్భంగా విశాలాంధ్ర వివిధ అతర్జణలతో ఎక్కువ పేజీలతో వెలువడుతుంది.

పాఠకులు, ఏజెంట్లు గమనించ గోర్తాం.

మేనేజర్.

విశాలాంధ్ర

1974 నవంబరు 12 మంగళవారం

పచ్చి ఫాసిస్టు లక్షణాలు

ఏనిమిది నెలలుపైగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం బీహారులో సాగుతోంది లెక్కలేనన్ని ప్రదర్శనలు జరిపారు సభలు జరిపారు ఘెరావోలు, ధర్నాలు జరిపారు.

బిహారులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్న కమ్యూనిస్టుపార్టీగాని, మరే యితర పార్టీ గాని ఈ ప్రదర్శనలను, సభలను ఎన్నడూ అడ్డుకొనలేదు ఆటంకపరచలేదు వారి ప్రదర్శనలు, సభలు స్వేచ్ఛగా జరుపుకున్నారు.

సభలు, ప్రదర్శనలు జరుపుకోవడం. తమ రాజకీయాభిప్రాయాలు చాటుకోవడం కనీస ప్రజాతంత్ర హక్కు- ఈ హక్కును శ్రీ జయప్రకాశ్ నారాయణ సంపూర్ణంగా వినియోగించుకున్నారు వినియోగించుకోవడమేకాదు, జె పి ఉద్యమకారులు అనేక విధాలుగా మితిమీరారు. తమ మాట ప్రకారం శాసనసభనుండి రాజీనామా చేయని సభ్యులను, సభ్యుల కుటుంబాలను అనేక దారుణ చర్యలకు గురిచేశారు సభ్యులకు చెప్పులు మెడల్లోవేసి అసభ్య నినాదాలతో పూరేగించారు. నడుములకు గొలుసుకట్టి రాంచీలోపలె వడివీధుల్లో నడిపించారు ఇంకా అనేక అవమానాలు చేశారు. ఇది ప్రజాతంత్ర హక్కుని కనీస మాన మర్యాదలు కలవాడెవ్వడూ అంగీకరించడు

శాసనసభ్యులచే రాజీనామాలు యిప్పించడానికి "మర్యాద లెంపకాయలు" కొట్టవచ్చునని శ్రీ జయప్రకాశ్ నారాయణ అనుమతించిన సంగతి అందరికీ తెలిసిందే

దీనినిబట్టి కనీస పౌరహక్కులు, ప్రజాతంత్ర హక్కులను యిదివరకే జె పి ఉద్యమకారులు ఏ విధంగా ఉల్లంఘించారో, ఏ విధంగా తమ గుత్త సొమ్ముగా వాడుకొన్నారో స్పష్టమైంది.

ఈనాడు కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని సవాలుచేస్తూ విడి విడిగాను, సంయుక్తంగాను బీహారులో ప్రదర్శనలు, సభలు జరుపుతూంటే జయప్రకాశ్ నారాయణ ఉద్యమకారులు ఏ విధంగా ప్రవర్తించుతున్నారో బీహారు ప్రజలముందు యావద్భారత ప్రజలముందు అతినగ్న స్వరూపంలో బైటపడుతూంది. రాంచీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువా నాయకత్వాన జరిగిన ప్రదర్శనపై, బహిరంగసభపై వీరుచాదులు చేశారు టపాకాయలు విసిరారు అనేక గుండుగాలు చేశారు.

నవంబరు 11 న పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శనలో పాల్గొనడానికి ముందురోజునుండివచ్చే అసంఖ్యాక రైతు, కూలీ,ఆదివాసిప్రజలనుఅడ్డుకొనడానికిఅనేకహింసాయుతచర్యలు సాగించారు జనతాటిక్కెట్ చెకింగ్ పేరుతో రైళ్ళపై, బస్సులపై కత్తులు, కర్రలు బాంబులు, మొదలైన మారణాయుధాలతో జాడులు చేశారు స్త్రీలను సహితం అనేక అవమానాల పాలే చేశారు చంటిబిడ్డలను ఎత్తుకొని పోయారు. లూటీలు చేశారు

ఇవి పచ్చి ఫాసిస్టు లక్షణాలు కాకపోతే మరేమిటి? తామే తిప్ప యితరుల ప్రదర్శనలు, సభలు జరుపుకోనీయరా? జనతా టికెట్ చెకింగ్ పేరిట రైళ్ళలో వచ్చేవారిని చెకింగ్ జరిపే అధికారం వీరికి ఎవరిచ్చారు?

తాముతప్ప యితర రాజకీయ పార్టీలు ప్రదర్శనలు, సభలు జరుపుకుంటే శాంతి భగ్నమౌతుందంట ఉద్రిక్తతలు సంఘర్షణలు చెలరేగుతాయట రెండేళ్ళ క్రితం ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు ఏ వాదనల్లైతే చేశారో అవే వాదనలు, అదే తీరులో నేడు బీహారులో జె పి ఉద్యమకారులు చేస్తూండటం గమనించ దగిన విషయం అయితే యిక్కడి చీలిక వాదానికి చివరకు ఎట్లిగతి పట్టిందో బీహారులో జె పి. ఫాసిస్టు ఉద్యమానికి అదేగతి పడుతుందనడం నిస్సందేహం!

చెరకు కనీస ధర టన్నుకు రు. 150 సాధనకు పోరాటం

చల్లపల్లి సుగర్స్ ఏరియా చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ తీర్మానం

చల్లపల్లి, నవంబరు 8

చెరకు కనీస ధర టన్నుకు రు 150 పాటించేందుకు పోరాటానికి సిద్ధం కావలసిందిగా చల్లపల్లి సుగర్స్ ఏరియా చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ రైతులకు విజ్ఞప్తి చేసింది

దివి తాలూకా చల్లపల్లి సుగర్స్ ఏరియా చెరకు పుత్పత్తిదారుల మహాసభ గతనెల 30 న దేవీన చల్లపల్లి గ్రామోల్స్ బంగాళా ఆవరణలో శ్రీ గొర్రెపాటి వీరాకృష్ణయ్య అధ్యక్షతను జరిగింది వివిధ గ్రామాలనుండి 150 మంది రైతు ప్రతినిధులు యీ సభకు వచ్చారు

ఈ సభలో సంఘ కార్యదర్శి శ్రీ కె. అచ్యుతరామయ్య చల్లపల్లి ప్యాక్టరీ మేనేజ్‌మెంటుండి గతసంవత్సరంబకాయలుఎలా రు బట్టుకోగలిగింది వివరించాడు చెరకు రైతులు ఐక్యంగావుండి పోరాడడంతో పాటు అసెంబ్లీలో మన ప్రతినిధులద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంద్వారా మన హక్కులు సాధించుకోగల్గామని తెలియజేశారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు 8 5 శాతం దిగుబడికి ఉన్నుకు రు 86 రేటు ఎంతమాత్రం రైతుకు గిట్టుబాటుకాదని, యీ రేటుప్రకారం రైతుకు యీ ఫ్యాక్టరి క్రింద శేషం టన్నుకి రు. 97 మాత్రమే వస్తుందని వివరించారు ఎరువుల రేటు రెట్టింపు చేసి, కొనాల్సినదానిలో మూడవవంతు ఎరువులు సప్లైచేయటం అన్యాయమని చెప్పారు. చెరకుసంబంధం తగినంత ధర, తగినంత ఎరువుల యివ్వక రైతులపై పన్నుల భారం పెంచుతున్నందువల్ల విసుక్కొహం పొంది, మరో జాణిజ్యపంటపై పు మరలుతున్నందువల్ల దేశ ఆర్థిక ప్రగతికి నష్టంబాటిల్లగలదని చెప్పారు, మిల్లు యజమానులకు అపారలాభాలు జేకూర్చే విధానం మార్చుకొని, రైతుకు ప్రోత్సాహకరంగా వుండే బట్టు టన్నుకి రు 100/- చొప్పున రేటు నిర్ణయించాలని అలాగే ఎరువులు, 100 కిలోల సత్రజని ఎరువుల తప్పక ప్రభుత్వమే కంటోలు రేటుకు యివ్వాలని, అప్పుడు ఎరువు హోమీపై వ్యాపారులద్వారా యజమానికి జరుగుతున్న దోపిడీ తగ్గుతుందని తెలియజేశారు.

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

నూజివీడు తా॥లో ఫాసిస్టు ఉద్యమ వ్యతిరేక వారం

యువజన సమాఖ్య అధ్వర్యాన

నూజివీడు, నవంబరు 11

నూజివీడు తాలూకా పలు గ్రామాల్లో యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఫాసిస్టు ఉద్యమ వ్యతిరేక వారం జరిగింది

ఈ సందర్భంగా యువజన నాయకులు శ్రీ సర్వతనేని కిషోర్ కంద్రిక, రమణక్కపేట, తూర్పు దిగవల్లి, అక్కిరెడ్డిగూడెం, గోగులంపాడు గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని యువజన సంఘాల ఏర్పాటుకు సహకరించారు

దిగవల్లి గ్రామ యువజన సమాఖ్యకు అధ్యక్షులుగా శ్రీ పొడపాటి ఇస్రాయేలు కార్యదర్శిగా శ్రీ బత్తుల సత్యవేదం మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

కంద్రిక గ్రామ యువజన సమాఖ్యకు శ్రీ దర్మారెడ్డి అధ్యక్షులుగా శ్రీ గడ్డం సంతోషం కార్యదర్శిగా మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు

రమణక్కపేటలో గ్రామ యువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ అనిల దుగ్గారావును కార్యదర్శిగా శ్రీ ఎ విజయకుమార్‌ను మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశారు తూర్పు దిగవల్లి గ్రామ యువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ టి నరసింహారెడ్డి, కార్యదర్శిగా శ్రీ ఏ కొండారెడ్డిమరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయారు

గోగులంపాడుగ్రామయువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ ఏ ఎన్ శేషయ్యను, కార్యదర్శి మరోఐదుగురు కార్యవర్గ సభ్యులతో ఎన్నిక చేశారు

కార్మికుల కోర్కెలపై ప్రభుత్వ దృఢ వైఖరి

శ్రీ సోమయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 11

పారిశ్రామిక కార్మికుల బోనస్, తదితర డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం గట్టి వైఖరి తీసుకోవాలని అఖిలభారత మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్ కె సోమయ్య అన్నారు

అసోసియేషన్ కేంద్రకమిటీ జాతీయసమావేశంలో అధ్యక్షోపన్యాసాన్నిస్తూ కార్మికుల కోర్కెలు అత్యావసరమైనవని, ఉత్పత్తితో సంబంధం లేనివన్నారు కార్మిక వర్గం అసహేతుకమైన డిమాండ్లు లేవనెత్తకుండా ప్రభుత్వం యీ గట్టి వైఖరి తీసుకోవటం అవసరమన్నారు ఎయిర్ ఇండియా రైత్వే సమ్మెకు సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న దృఢ వైఖరివల్ల హర్షంవ్యక్తపరిస్తూ యీ అనుభవాల నుండి గుణపాఠం తీసుకోవాలన్నారు.

ద్రవ్యోల్బణానికి తోడుగా మాంద్యం ఏర్పడటంతో ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నమైపోతున్నదనిచెప్పారు ప్రభుత్వ విధానాలే యీ పరిస్థితికి కారణమని శ్రీ సోమయ్య అన్నారు.

లెవీ ధాన్యం చెల్లించిన వారికి అదనంగా ఎరువులు

ఖమ్మం కలెక్టర్ ప్రకటన

ఖమ్మం, నవంబరు 8

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ సంవత్సరం లెవీని గత నవంబర్ లెవీ జరాయిలను చెల్లించిన భూస్వామ్యదారులకు మామూలుగా యిచ్చే ఎరువులతోపాటు అదనంగా లెవీగా చెల్లించిన ప్రతి క్వింటాల్ ధాన్యానికి 5 కిలోల నైట్రోజన్ ఎరువు ప్రోత్సాహక పథకంక్రింద అమ్మకం జరుగుతుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ వి ఆర్ కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియచేశారు

లెవీ ధాన్యం చెల్లించినవారికి లెవీమ్యాజిస్ట్రేట్లు సర్టిఫికేట్లు యిస్తారు. ఈ సర్టిఫికేట్లు చూపించి అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ అధికారులనుండి ప్రతి క్వింటాల్ ధాన్యానికి 5 కిలోల చొప్పున ఎరువులు పొందవచ్చునని అయన చెప్పారు.

లెవీ ధాన్యం ఇవ్వనందుకు జరిమానా

భీమవరం, నవంబరు 8

పెదకాపవరం గ్రామానికి చెందిన శ్రీమతి వి గంగాభవంతు దాన్యా లెవీధాన్యం ఇవ్వనందుకు ఇటీవల రు 300 జరిమానా విధించారు

ఇదే నేరంపై గరగపర్రు వాస్తవ్యుడు శ్రీ బంగార్రాజుకు రు 235 జరిమానా లేక 45 రోజుల జైలుశిక్ష విధించారు

వారిపై తహసీల్దార్ శేషులు దాఖలు చేశారు. (పి. పి.)

గుంటూరు జిల్లా వార్తలు

(విశాలాంధ్ర బిలేకరి)

దుగ్గిరాలలో అరుబయలు రంగస్థలం

తెనాలి తాలూకా దుగ్గిరాలలో జిల్లా పరిషత్ హైస్కూలులో అరుబయలు రంగస్థలాన్ని ఎక్సైజ్ పరిపాలన గనులశాఖా మాత్యులు శ్రీ వి పురుషోత్తమరెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ ప్రత్యేక రాష్ట్రాల కొరకు రెండు అందోళనలు జరిగిన తర్వాత రాజకీయ సుస్థిరత ప్రాముఖ్యం రాష్ట్రాభివృద్ధికి తెరిగినదని ఉద్ఘాటించాడు.

అరుబయలు రంగస్థల నిర్మాణం సాంస్కృతిక సాహిత్య అవసరాలను తీర్చుటకు పునరుద్యోగవకాశాలను ఆశాజనాన్ని మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రకటించారు

రీడింగ్ రూమ్ ప్రారంభం

మత్స్య పరిశ్రమ వాణిజ్యశాఖా మాత్యులు శ్రీ డి ముసుస్వామి హైస్కూలులో రీడింగు రూముకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థులు గ్రంథాలయాలను రీడింగ్ రూమ్‌లను విజ్ఞానాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు

శ్రీ ముసుస్వామి తమ ప్రసంగంలో గ్రామాలలో సంఘాయతీల ఆధీనంలోవున్న చెరువులలో చేపలను పట్టుకొనుటకు ఆ వృత్తిపై జీవించు మత్స్యకారులకు అద్దెకిచ్చుటకు యోచిస్తున్నదని తెలిపాడు

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు

పెరకలపూడిలో మహిళా సహకార సంఘం

పెరకలపూడికి చెందిన దుక్కిపల్లి వారి పాలెం హరిజనవాడలో మంత్రి డి ముసుస్వామి మహిళా సంక్షేమ సహకార పరపతి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మంత్రి శ్రీ ముసుస్వామి మాట్లాడుతు రాష్ట్రస్థాయిలో హరిజన ఫైనాన్షియర్ కార్పొరేషన్ ఏర్పరచి, ఆ సంస్థద్వారా హరిజనులకు ఆర్థికసహాయం అందించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదని కూడా తెలియజేశారు

పెరకలపూడిలో పాడి పశువులను కొనుక్కొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా తెనాలి బ్రాంచి క్రింద కోఆపరేటివ్ మిల్కు సప్లయి సొసైటీ సభ్యులకు యిచ్చిన అప్పు పథకమును మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి ఎండాడు

ఈ సందర్భమున మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రసంగిస్తూ 50 శాతం అప్పును హరిజనవాడ రోడ్ల నిర్మాణమునకు ఇచ్చుటకు ప్రయత్నించెదమని బాగ్దానంచేశారు

గ్రామంలోని చెరువుకట్టను హరిజనులు సాగుచేసి పండించుకొనుటకు అనుమతిస్తామని కోరారు

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

వైద్య విద్యార్థుల కాలేజీ యూనియన్

గుంటూరుజిల్లా వైద్య కళాశాల విద్యార్థి యూనియన్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ శేషంద్రయ్య ఇటీవల ప్రారంభోత్సవంచేస్తూ, విద్యార్థులు అధ్యాపకులు ఒకటి, రెండు మురికివాడలను నిర్ణయించుకొని అక్కడి ప్రజలకుసేవచేయుటకు ముందుకు రావాలని కోరారు

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సత్యేశ్వరరావు జరిహినవర్గాల అభివృద్ధికి జిల్లాకలెక్టరు శ్రీ శేషంద్రయ్య చేస్తున్న కృషిని కొనియాడారు

డాక్టర్ కృష్ణార్జునరావు యూనియన్ నూతన కార్యవర్గసభ్యులను జిల్లాకలెక్టరుకు పరిచయం చేశారు

అఖిలభారత మహిళా మహాసభ

అఖిలభారత మహిళా జాతీయ మహాసభ డిసెంబరు మాసంలో గుంటూరులో జరుగనున్నది

మహాసభను విజయవంతం చేయుటకు శ్రీమతి విమలాశేషద్రయ్య అధ్యక్షులుగానూ, శ్రీమతి విజయారామానుజం ప్రధాన కార్యదర్శిగాను, శ్రీమతి యస్ అన్నపూర్ణ కోశాధికారిగాను మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఆహ్వాన సంఘం ఏర్పడి తీవ్ర కృషి చేస్తున్నట్లు పాత్రికేయులకు శ్రీమతి విమలాశేషద్రయ్య, శ్రీమతి విజయరామానుజం తెలియజేశారు

విదేశ పర్యటనపై ఫోర్డ్‌కు వివరణ

కిసింగర్ చే

న్యూయార్క్, నవంబరు 10

సోవియట్, భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ పర్యటనలో, రోమేలో జరిగిన 18 రోజులపాటు జరిపిన పర్యటన వివరాలను క్యాంపు డేవిడ్ వద్ద అమెరికా అధ్యక్షులు ఫోర్డుకు విదేశాంగమంత్రి కిసింగర్ నేడు వివరించారు.

మాస్కో తర్వాత తర్వాత, భారత పర్యటన ప్రధానమైనదిగా కిసింగర్ అభివర్ణించారు

బంగ్లాదేశ్‌లో ఆకలిచావులు

భుట్టో ప్రసంగం

కరాచీ నవంబరు 10

బంగ్లాదేశ్‌లో క్షుద్బాధతో ప్రతిరోజు వేలాదిమంది మరణిస్తూ స్వాతంత్ర్యం వలనను దుచి చూస్తున్నారని పాక్ ప్రధాని భుట్టో నేడు చెప్పారు

బహవల్పూర్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ పాకిస్తాన్ అంతర్భాగంగా వున్నపుడు ఆకలి బాధలో ఒక్క బెంగాలీకూడా మరణించటాన్ని మేము అసలు మరిచిపోలేదు అని అన్నారు

ఒక్క బంగాళీనుండి ప్రతిసంవత్సరం 6 లక్షల టన్నుల బియ్యాన్ని తూర్పు పాకిస్తాన్‌కు వసూలుచేశారు ఇంకా గోధుమలు అవసాలు కూడా వసూలుచేశారు అని అయనన్నారు

బంగ్లాదేశ్‌లో ఏమిజరుగుతున్నదనుటకు పూర్తి బాధ్యత వహించాల్సింది భారత్ యేనని అయన ఆరోపించారు

5 గురు పోలీసు సిబ్బంది సస్పెన్షన్

మద్రాసు, నవంబరు 10

15 టన్నుల సారాను ఒక పోలీస్ వాహనంలో తీసుకు వెళుతుండగా పరిహద్దు చెక్ పోస్ట్ వద్ద శేరళ పోలీసులు పట్టివేసిన సంఘటన దృష్ట్యా కన్యాకుమారి జిల్లా ఎక్సైజ్ విభాగానికి చెందిన 5 గురు పోలీస్ సిబ్బందిని సస్పెన్షన్‌లో వుంచినట్లు తమిళనాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యస్ వి. అడుల్ నేడు ఒక ప్రకటనలో తెలియచేశారు

ఈ వాహనం డ్రైవరు, ఒక ఇన్‌స్పెక్టర్, ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లు సస్పెండ్ చేయబడిన వారిలో వున్నారని అయన తెలిపారు

ఈ సంఘటనపై పోలీస్ సూపర్నెంట్ శ్రీ పెరుమాళ్‌స్వామి డ్యూప్ జరుపుతున్నారని అయన చెప్పారు.

ప్యాసింజర్ బండితో షంటింగ్ ఇంజన్ ఢీ

జబల్‌పూర్ నవంబరు 10

జబల్‌పూర్ రైల్వేస్టేషన్ సమీపంలో రెండు ప్రయాణీకుల బోగీలతో వున్న ఒక షంటింగ్ ఇంజన్ బుధవారం - అకస్మాత్తుగా ప్యాసింజర్‌ను ఢీ కొనడం వలన 15 మంది ప్రయాణీకులు గాయపడ్డారు

హెచ్చుకూలి సాధింపు కై వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయం

పరికోతలలో

అమలాపురం, నవంబరు 11

ఈ రోజు గోదావరి జిల్లా ముమ్మిడివరం తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ కె నుబ్బారావు అధ్యక్షతన ముమ్మిడివరంలో యీ నెల 1 వ తేదీన జరిగింది 5 గ్రామాల నుండి 30 మంది కార్యకర్తలు హాజరై, తమ తమ ప్రాంతాలలోవున్న కూలీ రేట్లపై రిపోర్టులు ఇచ్చారు సమావేశానికి జిలా సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి హాజరై కూలి పెంపుదలకు కార్యకర్తలు కృషిచేయవలసిన అవసరాన్ని వివరించారు. గతంలో జరిగిన ఒకరెండుడిక్టేటు అమలు జరపని ప్రాంతాలలో సమావేశాలు జరిపి, వాటిని అమలు జరిపించుకొనుటకు కృషి చేయాలని, కూలి పెంపుకొరకు ఏరియాలో పేట మీటింగులు జరుపుటకు నిర్ణయం చేశారు వ్యవసాయ కార్మిక సంఘ విధికొరకు మట్టాడిపాలెం, సోమిదేవరపాలెం, అనాతవరం, కోమనపల్లి, కొత్తలంక గ్రామాలలో పరిశోధనలు కొనసాగించుటకు కార్యకర్తలు బాధ్యతలు తీసుకొన్నారు

అంబాజీపేటలో

అమలాపురం తాలూకా అంబాజీపేటలో యీనెల 3 వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ నేలపూడి సూరన్న అధ్యక్షతన జరిగింది శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి హాజరై హెచ్చుకూలి సాధించుటకు సంఘ కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరాన్ని వివరించారు. సమావేశానికి శ్రీ కార్మికులు హాజరై తమ అనుభవాన్ని తెలియపరచారు అన్ని పేటలవారితో సమావేశం జరిపి హెచ్చుకూలి సాధించుటకు కృషి చేయాలని నిర్ణయిస్తూ, తోట పనులకు కనీసకూలి రు 2 అకు తక్కువకు ఎవ్వరూ పెళ్ళకూడదని, యీనిర్ణయంపెంటనే అమలు జరపాలని నిర్ణయించారు శ్రీ యం తుల కె వి రెడ్డి, పి. ఆనందరావు జి సాహెబు మరికొందరు కార్యకర్తలు మాట్లాడారు సంఘవిధికి పరిశోధనలు కొనసాగించాలని నిర్ణయించారు

హత్యానేరంపై అరెస్టు

అమలాపురం పోలీసులచే

అంబాజీపేట నవంబరు 11

అమలాపురం తాలూకా యండుపల్లి గ్రామంలో గతనెల 6 వ తేదీన బల్లి కృష్ణమూర్తి అనే హరిజనుడు గ్రామ పంచాయతి చెర్వులో చేపలు పరుచుండగా చెర్వుకాపలదారు పిల్లా సూరన్న అను అతను కృష్ణమూర్తిని కర్రతో తీవ్రంగా గాయపరిచాడు గాయపడిన కృష్ణమూర్తిని అమలాపురం ఎదుర్వాఆసుపత్రిలో చేర్చారు కృష్ణమూర్తి ఆసుపత్రిలో అక్టోబరు 10 వ తేదీన మరణించాడు అమలాపురం సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ టి వి బి కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టరు శ్రీ యస్ అప్పలకొండ దర్యాప్తు జరుపుతున్నారు. కేసు భారత శిక్షాస్మృతి 302 విక్షనుక్రింద నమోదు చేయబడింది ముద్దాయి సూరన్నను అమలాపురం అడిషనల్ జ్యూడిషియల్ మజిస్ట్రేటు శ్రీ పి పాండురంగారావు ముందు హాజరుపర్చారు.

రైల్వే ఉద్యోగుల సర్వీస్ బ్రేక్

రాజ్యసభలో మంత్రివివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11

గత మేలో జరిగిన రైల్వే సమ్మెలో పాల్గొన్నందుకుగాను 5 91 లక్షల మంది రైల్వే ఉద్యోగుల సర్వీస్‌బ్రేక్‌కు గురయ్యారని నేడు రాజ్యసభలో రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి తెలియచేశారు

రైల్వే ఉద్యోగుల చట్టవిరుద్ధ సమ్మెలో పాల్గొన్నందుకు సర్వీస్ బ్రేక్‌గా పరిగణించటం జరిగింది దీనిని రద్దు చేయటానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకునేందుకు సమ్మె సమయంలో ఆయా ఉద్యోగుల ప్రవర్తనను వారిపై శేషులను పరిశీలించటం జరుగుతుంది అని ఆయనన్నారు

ఇందువరకు 3 37 లక్షలమందికి సంబంధించి సర్వీస్ బ్రేక్‌ను రద్దుచేయటం జరిగింది మిగిలినవారికి సంబంధించి యింకా ఒక నిర్ణయం తీసుకోలేదు అని ఆయన చెప్పారు

రైల్వేసమ్మెలో పాల్గొన్నందుకు గానూ సర్వీసు నుంచి తొలగించబడిన 18500 మందిలో 11,000 మందిని తిరిగితీసుకోవటం జరిగిందని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బూటాసింగ్ నేడు రాజ్యసభలో లిఖిత పూర్వకంగా తెలియచేశారు

డీసిల్ ఆయిల్ కేటాయింపులపై రాష్ట్రాలతో చర్చలు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 11

డీసిల్ ఆయిలు పర్నాస్ ఆయిల్ కేటాయింపుల సంబంధించిన విధానాన్ని సమీక్షించేందుకు నవంబరు 16 వ తేదీ రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసినట్లు నేడు రాజ్యసభలో పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ కె డి. మాలవ్యా తెలియచేశారు

దేశంలో ప్రస్తుతం వ్యవసాయ రంగం డీసిల్ ఉత్పత్తి 12 శాతం వినియోగించుకుంటున్నదని అయన తెలిపారు.

కృష్ణమీనన్‌కు లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబరు 11

మి. కె కృష్ణమీనన్ మృతికి లోక్‌సభ శ్రద్ధాంజలి ఘటించింది.

కృష్ణమీనన్ గొప్ప పార్లమెంటేరియన్ అని స్పీకర్ బిజాబుల్కర్ అన్నారు

అయన మృతికి సంతాప సూచకంగా సభ ఒక నిమిషం మౌనాన్ని పాటించింది.

పార్లమెంటు సభ్యుడు తర్వాత ప్రత్యేక సంతాపసభ జరుపుతారని స్పీకరు ప్రకటించారు.

కృష్ణమీనన్ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వ్యక్తి అని దేశభక్తుడు, రాజనీతిజ్ఞుడు అని స్పీకర్ అన్నారు

సభలో అయన గొప్ప పార్లమెంటేరియన్‌గా వ్యవహరించడాన్ని కొనియాడారు

మీనన్ మూడవ, నాల్గవ, ఐదవ లోక్‌సభల్లో సభ్యులుగా వున్నారు. ఒకసారి రాజ్యసభ సభ్యులుగా వున్నారు

మృతిచెందిన ముగ్గురు లోక్‌సభ మాజీ సభ్యులకు కూడా లోక్‌సభ శ్రద్ధాంజలి ఘటించింది

ప్రధాన మంత్రితో రాక్ ఫెల్లర్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 11

అమెరికా కోటీశ్వరుడు డేవిడ్ రాక్‌ఫెల్లర్ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపారు

భారత దేశంలో పర్యటన పూర్తిచేసుకుని స్వదేశం తిరిగి వెడుతూ పత్రికా గోష్ఠిలో యీ సమాచారాన్ని రాక్‌ఫెల్లర్ తెలియ చేశారు. భారత దేశంలో కొత్తగా అమెరికా పెట్టుబడుల అవకాశాలపైన, తనకు చెందిన మాన్‌హట్టన్ బ్యాంకును ఇక్కడ కూడ పెట్టటంపైన ప్రధానంగా చర్చలు జరిగాయన్నారు.

భారత్ అమెరికా ఆర్థిక సహకారానికి అనువైన వాతావరణం చిహ్నాలు తన పర్యటన సందర్భంగా కనిపించాయని రాక్‌ఫెల్లర్ అన్నారు.

కారుతో లారీ ఢీ; నలుగురి మృతి

కొట్టాయం, నవంబరు 11

ముందుపోతున్న కారును ఢీకొని ప్రక్కనున్న కాలువలోకి నేరుక్కడ ఒక లారీ పడిపోవటంతో నలుగురు వ్యక్తులు మరణించారు

ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, మరో ఇద్దరు ప్రయాణీకులు గాయపడ్డారు

కారులో వున్నవారు ఎవరూ గాయపడ లేదు కారు బాగా దెబ్బతిన్నది

ఇంద్రకీలాద్రి పరిసరాల్లో

"భీమా లేని కార్మిక ఆరోగ్య పథకం"

జబ్బు ఏదైనా కావచ్చు. ఇచ్చేది ఎ బి సి టాబ్లెట్స్ మాత్రమే వారం రోజులూ ప్రమాదానికి భ్రమశక్తిని అందించి కోల్పోయిన శక్తిని పూరించుకోవడానికి డిస్పెన్సరీకి వేళకే లభించేది డాక్టర్ల నిర్బంధి అదిరింపులు, డిస్పెన్సరీలకు రోగులు, రోగులకు కావలసిన మందులు, మందుల ధరలు పెరుగుతున్నాయి కాని మందుల కొనుగోలు బడ్జెట్ మాత్రం పెరగనలంటున్నది ఇంజెక్షన్ మాదిరి నెప్పి ఎక్కువ ఎక్కించే మందు తక్కువ గవర్నమెంటు వేయ, సత్యనారాయణపురంలోని ఇ యస్ ఐ డిస్పెన్సరీలో కార్మిక ఆరోగ్య భీమా పథకం క్రింద కార్మికుల వేతనాల నుండి కొంత, యాజమాన్యం నుండి అంతకురెట్టింపు వసూలుచేసి ప్రభుత్వం కార్పొరేషన్ క్రింద డిస్పెన్సరీలను హాస్పిటల్స్‌ను నిర్వహిస్తున్నది ఒక్కొక్క కార్మికుడి నుండి నెలకు సగటున రు 3, యాజమాన్యం నుండి రు 6 వసూలు చేస్తున్న ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నదా? లేక తన వసూలు ఆరోగ్యాన్ని కాపాడుకున్నదా అన్న అనుమానాన్ని కలుగజేస్తున్నాయి ఈ డిస్పెన్సరీలు గవర్నమెంటు ఇ యస్. ఐ డిస్పెన్సరీకి దాదాపు ఆరువేల కార్డులు ఎటాచ్ చేయబడ్డాయి కుటుంబ సభ్యుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే కనీసం 20వేల మంది ఆరోగ్యాన్ని అక్కడ మదుపు పెట్టారు ఈ డిస్పెన్సరీ మందుల కొనుగోలుకు కార్పొరేషన్ కేటాయించింది వగటున నెలకు రు. 5 వేలు. డిస్పెన్సరీకి కేటాయించబడిన కార్మికులు, యాజమాన్యం ప్రభుత్వానికి యిస్తున్నది నెలకు కనీసం రు 16 వేలు: పెరిగే ధరలతో గాలన్ చేయలేని జీతాల కారణంగా కర్మాగారాల కారణంగా పౌష్టికాహారం లేక ఎదుగుతున్న రోగాలతో నెలకు కనీసం ఐదువేల మందణినా డిస్పెన్సరీల వలకరించవలసివుంటుంది తలనొప్పి తగ్గటానికి 25 పైసలు అవసరమవుతున్నయీ రోజుమందుల రోజుల్లో రూపాయకు రోగంరూపం లేకుండాపోతుందా? కార్పొరేషన్ కార్పిడెన్సును అతిసందిగ్ధాలి మందులుండిరక్షణపోవటంతోపాటు మన్యాదకూడ దొరకటం లేదన్నది కార్మికుల నిమర్శ. కార్మికుల కాళ్ళపై కార్మికుల ఇంట్లో వారే గాక వారిచుట్టు ప్రక్కల కూడ డిస్పెన్సరీలో తమను వలకరిస్తుంటారన్నది ఒక డాక్టరు తీర్పుడు. దీని కారణంగా అసమ్మెల్లయిన పరిస్థితి గుడ్డిగా తయారవుతున్

కృష్ణా ట్రిబ్యునల్‌తో కర్నాటక సహకారం

కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 11

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్‌తో సహకరించి ట్రిబ్యునల్ కార్యకలాపాలలో పాల్గొనవలసిందిగా కర్నాటక ప్రభుత్వానికి కేంద్రం విజ్ఞప్తి చేసిందని వ్యవసాయ డిప్యూటి మంత్రి కె యస్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

ట్రిబ్యునల్ తమవాదనలను ఆంగ్లకితంతనే అభిప్రాయంతో కర్నాటక తమ న్యాయవాది ఆగస్టు 19 న ట్రిబ్యునల్ వాదనలను బహిష్కరించారని శ్రీ సింగ్ అన్నారు ఆగస్టు 28 వ తేదీ వరకు కార్యకలాపాలను కొనసాగించి, ఆ తర్వాత ట్రిబ్యునల్ విచారణ నాయిదా పడింపని శ్రీ సింగ్ తెలిపారు.

అంతరాష్ట్ర నదీజలాల వివాదాలను పరిష్కరించుకొనేందుకు రాజ్యాంగం ప్రకారం ట్రిబ్యునల్ ఒక్కటే సాధనం కాబట్టి వాదాలలో పాల్గొనవలసిందిగా కర్నాటక ప్రభుత్వాన్ని కేంద్రం కోరిందని చెప్పారు

తప్పుడు వార్తలపై ధిల్లాన్ ఖండన

లోక్‌సభలో

న్యూఢిల్లీ, నవంబరు 11

లాకర్‌లో ఏకపార్టీ ప్రభుత్వం వుండాలని పిల్లలాగేరో తాను సూచించినట్లు వచ్చిన వార్తలను నేడు లోక్‌సభలో స్పీకర్ శ్రీ ధిల్లాన్ ఖండించారు

శకముందు తన భార్యతో కూడా రాజకీయ వ్యవహారాలను గురించి మాట్లాడబోనని ఆయన చలో క్లిగా అన్నారు

గత వారం ఫిల్లాంగ్ దోరక్షిక్షల్ సమావేశంలో చేసినట్లు చెప్పబడుతున్నవ్యాఖ్యలు, తన వ్యాఖ్యలను ఖండిస్తూ గత శనివారం శ్రీ ధిల్లాన్ ప్రకటనను నేడు లోక్‌సభలో శ్రీ జ్యోతిర్మయిబసు, శ్రీ దినేష్‌భట్టాచార్య ప్రస్తావించారు

ఈ విషయాన్ని నేను ఇంతకుముందే స్పష్టం చేశాను. సాంఘిక లేదా క్లబ్ కంక్లేవ్‌లకు కూడా స్పీకర్ వెళ్ళటం సరికాదని నేను గుర్తుపెట్టుకున్నాను అని ఆయన అన్నారు.

రాంచీలో ప్రదర్శన

రాంచీ, నవంబరు 10

ఆయప్రకాశ్ ఆందోళనకు వ్యతిరేకంగా నేడు రాంచీలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన గొప్ప ప్రదర్శన జరిగింది అనంతరం జరిగిన బహిరంగసభలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బరువా ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ బరువా ప్రసంగిస్తూ ప్రజాతంత్ర వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న జయప్రకాశ్ ఆందోళనను తిప్పికొట్టవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

శ్రీ బరువా ప్రసంగిస్తుండగా జయప్రకాశ్ ఆందోళన అనుయాయులు వలు మార్లు ఉపాకాయలు వేశారు కాంగ్రెస్ కార్యకర్తల జయప్రకాశ్ ఆందోళన అనుయాయిలమధ్య అనేకసార్లు తర్కణలు జరిగాయి పర్యవసానంగా పలువురికి గాయాలు తగిలాయి పోలీసులు అనేక మందిని అరెస్టు చేశారు

కాంగ్రెస్ ప్రదర్శనను భగ్నం చేయడానికి విద్యార్థి కార్యాచరణ సమితి నవ నిర్మాణ సమితి నేడు బంద్‌కు పిలుపు ఇచ్చింది

పిరిపూర్‌లో పోలీస్ యిన్‌స్పెక్టరు అఘాయిత్యాలు

జిల్లా రైతు సంఘ కార్యదర్శి ఖండన

పిరిపూర్‌కాగజ్‌నగర్, నవంబరు 4

పిరిపూర్ తాలూకాలోని గ్రామాలలో ముఖ్యంగా బాబాసాగర్ గ్రామంలోని కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాలను, అగ్రామ భూస్వాములతో పిరిపూర్ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టరు మిలాజ్ అను అన్యాయంగా అరెస్టులుచేసి హింసిస్తున్నారు తంపులానని బెదిరించి వందలాది రూపాయలు లంచాలు తీసుకోవడం అక్రమంగా కేసులు బనాయించి కొట్టడమంటూ తిన్నడం జరుగుతున్నది

ఇతర గ్రామాల పేదలను కూడా బెదిరించి వివరీతంగా లంచాలు తీసుకొని పేద రైతులను యముడుగా, ధనికభూస్వాములకు వత్ల వ్యాపారులకు దేవుడుగా తయారై, ప్రజా రక్షకునిగా వుండవలసిన యితను ప్రజాభక్షునిగా మారి గ్రామాలలోపేరుపొందిన యితనిపై కమ్యూనిస్టుపార్టీ అసీసులుఅనేక తిపోర్టులు వచ్చినందున బాబాసాగర్, పిరిపూర్ కాగజ్‌నగర్ పట్టణాల్లో అదిలాబాద్ జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పి నర్సయ్య శ్రీ యస్ తిరపతిరావు తదితరులు పర్యటించి, యీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు పేర రైతాంగంపై జరుపుతున్న దుర్మార్గాలపై ప్రత్యక్షంగా రైతులను కలుసుకొని వివారించి ఒక నివేదికను రాష్ట్ర కమిటీకి సమర్పించాలని అదిలాబాద్ జిల్లా రైతుసంఘం నిర్ణయించింది.

తిమ్మారెడ్డి

(1 వ పేజీ తరువాయి)

కాలాలనుమిళ్తంగా తొంగిందాలన్నారు అలాగే పోషణం తెస్తామని చెప్పుతూ అత్మవంచన చేసుకుంటున్న కాంగ్రెస్‌పార్టీని కూడా తొంగిస్తే బాగుంటుందని అన్నారు.కాంగ్రెస్ పోషణం తెచ్చేది లేదని మన ఇద్దరికి తెలుసు అని ఒక విలేకరి వెంటనే అన్నారు

ఎవరు కాంగ్రెస్

రాష్ట్రకాంగ్రెస్ నాయకత్వం తన ప్రకటనపై ఇచ్చిన సంజాయిషీ నోటీసు గురించి ప్రస్తావించగా అసలు కాంగ్రెస్ అనే మనిషి ఈ రాష్ట్రంలో వున్నాడా అని శ్రీ తిమ్మారెడ్డి ప్రశ్నించారు.

నేను కాంగ్రెస్‌లో వున్నానో లేదా ఎక్కడున్నానో నాకే తెలియదని మాజీ మంత్రి అన్నారు

